A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 122 ఆదివారం నవంబర్ 19- 2023 పేజీలు 4. వేల :4 /

# సీఎం జగన్ రాజ గురువు సంచలన నిర్ణయం..!

ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం నవంబర్ 18:
విశాఖ శ్రీ శార దా పీఠం అధినేత స్వరూపానందేంద్ర సరస్వతి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. రాజకీయ నేతలకు ఆయన చాలా ఇష్టమైన స్వామీజీగా చెబుతుంటారు. ముఖ్యంగా వైసీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాజ గురువుగా స్వరూపానందేంద్రను అంతా అభివర్ణిస్తుంటారు. కీలక పదవులు కావాల్సిన వాళ్లు ఆయనతో సీఎం జగన్ కు సిఫార్సు చేయించుకుంటారని కీలక పదవుల్లో స్వామీజీ మాట చాలాసార్లు చెల్లుబాటు అయ్యిందని బయట ఇన్సైడ్ టాక్.కాగా ఇన్నాళ్లూ విశాఖపట్నం నగరానికే పరిమితమైన శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర తన మకాంను హైదరాబాద్ కు మార్చడానికి నిర్ణయించారు. విశాఖలో తన చివరి పుట్టిన రోజు గడుపుతానని.. ఇక ఆ తర్వాత తన జీవితమంతా హైదరాబాద్ లోనే ఉంటానని స్వరూపానందేంద్ర సంచలన ప్రకటన చేశారు.
హైదరాబాద్ సమీపంలోని కోకాపేటలో విశాఖ శారదా పీఠం చేపట్టిన ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక అధ్యయన కేంద్రంగా తీర్చిదిద్దుతామని స్వరూపానందేంద్ర తెలిపారు. విశాఖలో ఇదే తన చివరి జన్మదినోత్సవమని చెప్పారు. వచ్చే ఏడాది షష్టిపూర్తి కోకాపేటలోని ఆధ్యాత్మిక అధ్యయన కేంద్రంలో చేసుకుంటానని వెల్లడించారు. అక్కడే ఉంటూ ఆదిశంకరుల అద్వైత తత్వంపై పరిశోధనలు చేపడతానని వివరించారు. ఈ మేరకు నవంబర్ 17న ఆయన తన జన్మదినోత్సవాన్ని విశాఖ శారదా పీఠంలో ఘనంగా నిర్వహించారు.
తాను సన్యాసం స్వీకరించి 30 ఏళ్లు పూర్తయిందన్నారు. తెలుగునాట శంకరాచార్య సంప్రదాయాన్ని అనుసరిస్తూ ఆధ్యాత్మిక విప్లవాన్ని సృష్టించేలా విశాఖ శారదా పీఠాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. ఆదిశంకరుల అద్వైత తత్వంపై విదేశాల్లో సైతం అధ్యయనం జరుగుతోందన్నారు. తాను అధ్యయన కేంద్రంలోనే ఉంటూ పరిశోధనల్లో పాల్గొంటానని చెప్పారు. శారదా పీఠం బాధ్యతలను వచ్చే ఏడాది.. పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామికి అప్పగిస్తానని వెల్లడించారు. విద్యాధికుడైన



ఆయన ధర్మ పరిరక్షణ బాధ్యతలు చూసుకుంటారు అని తెలిపారు.
మరోవైపు స్వరూపానందేంద్ర శిష్యుడు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన పరిపాలనను జనవరి నుంచి విశాఖ నుంచి చేపట్టడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే రుషికొండపై ఉన్న నిర్మాణాలను సీఎం నివాసానికి, క్యాంప్ ఆఫీసుకు అధికారుల కమిటీ ఎంపిక చేసింది. వాటినే ప్రభుత్వానికి సూచించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వానికి రాజ గురువుగా పేరున్న స్వరూపానందేంద్ర సరస్వతి హైదరాబాద్ కు వెళ్లిపోనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# జనసేన, బీజేపీ కలిసే పోటీ చేస్తాయి... మరి టీడీపీ?!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 18:
ఎన్నికల్లో జనసేనతో కలిసి పోటీ చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, ప్రతిపక్షాలపై కక్షా పూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. జనసేన, టీడీపీ ఉమ్మడి మినీ మ్యానిఫెస్టోపై కసరత్తు చేస్తుండగా పొత్తుల అంశంపై పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.
ఏపీ ఎన్నికల్లో జనసేన, బీజేపీ కలిసే పోటీ
ఇప్పటికే టీడీపీతో కలిసిన జనసేన
అలాగైతే, టీడీపీతో బీజేపీ కలిసి పనిచేస్తుందా..?
ఆంధ్రప్రదేశ్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే పోటీ చేస్తాయని ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆమె చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం.. ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని గాలికొదిలేసి కక్షాపూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే.. ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం దారుణం అన్నారు. శుక్రవారం (నవంబర్ 17) నెల్లూరులో మీడియా సమావేశంలో పురందేశ్వరి మాట్లాడారు.
రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులిస్తోందని, వైఎస్ జగన్ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ లేదని పురందేశ్వరి ఆరోపించారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, మరోవైపు పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా తాత్సారం చేస్తున్నారని ఆమె అన్నారు. ఏపీలో రోడ్ల పరిస్థితిపై సోషల్ మీడియాలో జోకులు వస్తున్నాయని ఎద్దేవా చేశారు.
వైసీపీ ప్రభుత్వం రైతులను కూడా నిర్లక్ష్యం చేస్తోందని పురందేశ్వరి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారని.. ప్రశ్నించడం విపక్షాల హక్కు అని ఆమె అన్నారు.
ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలిసే పోటీ చేయడానికి అంగీకారానికి వచ్చాయి. ఉమ్మడి మ్యానిఫెస్టో పైనా కసరత్తు చేస్తున్నాయి. ఇరు పార్టీల నుంచి ప్రతినిధుల బృందం ఇప్పటికే పలుమార్లు సమావేశమయ్యాయి. కేంద్రంలో బీజేపీతో కలిసే వెళ్తామని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చెబుతుండగా.. టీడీపీతో కలిసి పోటీ చేసే విషయంపై బీజేపీ ఇప్పటికీ ఎటూ తేల్చలేదు. ఈ నేపథ్యంలో జనసేన – టీడీపీ, బీజేపీ కూటమి విషయంలో ఏపీ గందరగోళం నెలకొన్నది

# జగన్ "వై నాట్ 175" వెనుక భారీ ప్లాన్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 18:
ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి మళ్ళీ అధికార పీఠంపై కూర్చోవాలి అనుకుంటున్నారు. అయితే ఎప్పుడు జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన కూడా " వై నాట్ 175 " అని మాట్లాడుతూ ఉంటారు.అయితే అప్పట్లో మంచి పేరు ఉన్నప్పుడే ఏపీలో ఈయనకు 175 సీట్లు రాలేదు.అయితే అలాంటిది ఇప్పుడు ఈయనపై కాస్త వ్యతిరేకత ఏపీ ప్రజలకు ఉంది.అలాంటిది ఇప్పుడు 175 సీట్లు ఎలా వస్తాయి అని అందరూ ఆశ్చర్యపోతున్నారు.అయితే ఈయన పదేపదే వై నాట్ 175 అని మాట్లాడడం వెనుక భారీ ప్లాన్ ఉందని, ఆ ప్లాన్ సక్సెస్ అయితే కచ్చితంగా జగన్ సక్సెస్ అవుతారు అంటూ కొంతమంది రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక అసలు విషయం ఏమిటంటే..ఏపీలో వైసిపి పార్టీకి బలమైన పోటీని ఇచ్చేది కేవలం టిడిపి పార్టీ మాత్రమే. ఇక అక్కడ టిడిపి పార్టీ జనసేన తో పొత్తు పెట్టుకుని చాలా వరకు ఓట్లను లాగేసే పనిలో ఉంది. అంతేకాకుండా బిజెపితో కూడా కాస్త సన్నిహితంగానే మెదులుతోంది.ఈ లెక్కన టిడిపి వైసిపి పై వచ్చే ఎలక్షన్స్ లో భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అని కొంతమంది భావిస్తున్నారు. అయితే వారి గెలుపును ముందుగానే పసిగట్టిన జగన్మోహన్ రెడ్డి పెద్ద ప్లాన్ వేశారు.అదేంటంటే.. ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ని నాన్ బెయిలబుల్ కేసులో ఇరికించారు.



అయితే ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగో లేకపోవడంతో నెల రోజులపాటు ఆయనను జైలు నుండి వదిలేశారు.ఇక నెల రోజులయ్యాక మళ్ళీ జైల్లోకి చంద్రబాబు నాయుడు వెళ్లడమే.అయితే టిడిపి పార్టీని దెబ్బ కొట్టేలా ఎవరైతే రాబోయే ఎలక్షన్స్ లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా టిడిపి పార్టీ నుండి పోటీ చేస్తారో వారందరిపై లేనిపోని కేసులు పెట్టి కోర్టుల చుట్టూ,పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగేలా చేయాలని ఓ పెద్ద వ్యూహం పన్నారట జగన్మోహన్ రెడ్డి. ఇక దానికి ప్రధాన ఉదాహరణగా పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ని తీసుకోవచ్చు. ఆయన ఎప్పుడో సంవత్సరం కింద జరిగిన దానికి నిన్న అరెస్టు చేసి జైల్లో నాన్ బెయిబుల్ కేసు కింద ఇరికించారు. ఇలా చాలామంది టిడిపి నాయకులను ఏదో ఒక కేసులో ఇరికించి ఎలక్షన్ టైం లో కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగేలా చేయాలి అని జగన్మోహన్ రెడ్డి ప్లాన్ వేశారట. ఇక ఈ ప్లాన్ కనుక సక్సెస్ అయితే టిడిపి నాయకులందరూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండరు.దాంతో తమ ప్రచారానికి ఎలాంటి దోకా ఉండదని, అలాగే ఈసారి కూడా తమదే విజయం అని, అందుకే జగన్మోహన్ రెడ్డి పదేపదే "వైనాట్ 175" అంటూ జపం చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## వైసిపి టిడిపిని కట్టడి చేసిందా..?

# వ్యూహాత్మక తప్పిదం చేసిందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 18:
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రెండు నెలల కిందటితో పోలిస్తే.. ఇప్పుడు మౌలికమైన మార్పులు వచ్చాయి. అదేమిటంటే.. రెండు నెలల కిందట ఎటు వైపు చూసినా టీడీపీ నేతల కార్యక్రమాలు కనిపించేవి.అప్పుడు వైఎస్ఆర్సీపీ నేతల హడావుడి పెద్దగా ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రతిపక్ష నేతలు తమ కార్యాచరణ అమలు చేయడానికి ఇంకా క్లారిటీ కోసం చూస్తున్నారు. అయితే అధికార పార్టీ మాత్రం వరుస కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తోంది. వాటికి ఆదరణ ఎలా ఉందన్న సంగతిని పక్కన పెడితే.. మొదట సామాజిక సాధికార బస్సు యాత్రలు చేశారు. ఇప్పుడు వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇది పేరుకు ప్రభుత్వ కార్యక్రమం కానీ.. అసలు మాత్రం వైసీపీ కార్యక్రమమే.
రాజమండ్రిలో నిర్వహించిన మహానాడును సూపర్ సక్సెస్ చేసుకున్న టీడీపీ అక్కడే మినీ మేనిఫెస్టోను ప్రకటిచింది. ఆరు ప్రజాకర్షక హామీలను ఇచ్చి.. గ్యారంటీ పేరుతో ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభించింది. చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల ఆలస్యానికి వ్యతిరేకంగా యుద్ధ భేరీ అని.. భవిష్యత్ కు గ్యారంటీ అని పలు రకాల కార్యక్రమాలతో క్రమంగా ప్రజల్లోకి వెళ్తున్నారు. అదే సమయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని ఓ విడత ప్రచారం చేశారు. పార్టీ నేతలకూ అసైన్ మెంట్ ఇచ్చారు. పార్టీ నేతలంతా ప్రజల్లోకి వెళ్తున్నారు. మరో వైపు నారా లోకేష్ పాదయాత్ర సాగుతోంది. కుప్పంలో ప్రారంభమైన యాత్ర.. ఓ చరిత్ర సృష్టించే దిశగా సాగుతోందన్న అభిప్రాయం టీడీపీ క్యాడర్ లో ఏర్పడింది. ఇలా టీడీపీ పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్తున్న సమయంలో రాజకీయ పర్యటనలో ఉన్న సమయంలోనే చంద్రబాబును కర్నూలులో సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికీ ఆయన మధ్యంతర బెయిల్ పై ఉన్నారు. పూర్తి స్థాయి బెయిల్ రాలేదు. మరో వైపు వరుసగా ఆరు కేసులు నమోదు చేశారు. సుప్రీంకోర్టులో 17ఏ కేసు సానుకూలంగా వస్తే తప్ప చంద్రబాబుకు రిలీఫ్ లభించదు. వ్యతిరేకంగా వస్తే ఎన్ని కేసులు పెడితే అన్ని కేసుల్లో బెయిల్ కోసం ప్రయత్నించాలి. కానీ చంద్రబాబు ఎన్నికల సన్నాహాలు దెబ్బతీయడానికి ఎన్ని కేసులైనా పెట్టి అరెస్టులు చేస్తూనే ఉంటారన్న ప్రచారమూ జరుగుతోంది.
మరో వైపు చంద్రబాబు అరెస్టు పరిణామాల వరకూ వైఎస్ఆర్సీపీ పెద్దగా ప్రోగ్రామ్స్ పెట్టుకోలేదు. సీఎం జగన్ పథకాల బటన్లు నొక్కేందుకు జిల్లాలకు వెళ్లినప్పుడు ఎన్నికల ప్రచారం తరహాలో ప్రసంగాలు చేయడం, గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో ఎమ్మెల్యేలు, ఇంచార్జులు చేసే పర్యటనలు మినహా పెద్దగా కార్యక్రమాలు లేవు. చంద్రబాబు అరెస్టు తర్వాత టీడీపీ ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలు బ్రేక్ పడటంతో వైసీపీ అందుకుంది. బస్సు యాత్రలు.. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను ప్రకటించి అమలు చేస్తోంది. ఇంటింటికివెళ్తోంది. మరో వైపు సీఎం జగన్ వివిధ అబివృద్ధి పనుల పేరుతో నియోజకవర్గాల పర్యటనలకు వెళు_న్నారు.
అయితే టీడీపీని కట్టడి చేయడానికి వారి ఎన్నికల సన్నాహాలు దెబ్బతీయడానికి వైసీపీ పన్నిన వ్యూహం టీడీపీకి మేలు చేసిందనే అభిప్రాయం ఎక్కువగా నిపిస్తోంది. ఏ రాజకీయ పార్టీకైనా కావాల్సింది ప్రచారం. చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుండి ప్రపంచంలో తెలుగు వారు ఉన్న ప్రతి దేశంలోనూ ఆయనకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగళూరు, చెన్నైల్లోనూ ప్రదర్శనలు జరిగాయి. యాభై రెండు రోజుల పాటు వీటిని కొనసాగిస్తూనే ఉన్నారు. చివరికి తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ చేయడం లేదని ప్రకటించిన తర్వాత కూడా గచ్చిబౌలి స్టేడియంలో సీబీఎన్ గ్రాటిట్యూడ్ కాన్సర్ట్ నిర్వహించారు. నిజానికి చంద్రబాబు బయట ఉంటే.. సైబరాబాద్ ను నిర్మించానని పదే పదే చెప్పుకునేవారు. కానీ ఆయన జైల్లో ఉండటం వల్ల .. ఇలాంటి ప్రచారం ఐటీ ఉద్యోగులు చేశారు. చంద్రబాబు చేసిన మంచి పనులన్నీ ప్రజలకు తెలిసేలా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మధ్యంతర బెయిల్ వచ్చిన తర్వాత ఉండవల్లి నివాసానికి వెళ్లే ప్రతీ చోటా.. ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడి స్వాగతం పలికారు. దీంతో చంద్రబాబు కాన్వాయ్ చాలా నెమ్మదిగా సాగింది. ప్రజా స్పందన చూసి టీడీపీ నేతలు సంతోషపడ్డారు. చంద్రబాబు అరెస్ట్ వల్ల టీడీపీకి మేలే జరిగిందని టీడీపీ వర్గాలు ఓ అంచనాకు వస్తున్నాయి. మరో నాలుగు నెలల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తున్న సమయంలో టీడీపీకి మరింత మేలు చేసేలా పరిస్థితులు ఉన్నాయని టీడీపీ ఓ అంచనాకు వచ్చింది. వైసీపీలోనూ అదే అభిప్రాయం ఉంది. అందుకే సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఎన్నికలకు ముందు సింపతీ వచ్చేలా ఎందుకు అరెస్టులు చేస్తామని ప్రశ్నిస్తున్నారు. ఆయన ఉద్దేశం తమ ప్రమేయం లేకుండా అరెస్టు జరిగిందని చెప్పడమే. కానీ ప్రజలు ఎలా నమ్మగలరు ?
3 ఏళ్ల చంద్రబాబును ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని ఆయనను జైల్లోనే ఉంచి.. ఎన్నికలకు వెళ్లాలనుకున్నారని టీడీపీ విస్తృత ప్రచారం చేసింది. చంద్రబాబు సతీమణి నిజం గెలవాలి పేరుతో ప్రజల్లోకి వెళ్లారు ఈ మధ్య కాలంలో వైసీపీ మంత్రులు చేసిన వివాదాస్పద ప్రకటనలు, చంద్రబాబు మరణం, భువనేశ్వరి అరెస్టు అంటూ చేసిన

ప్రకటనలను ప్రజల్లోకి తీసుకెళ్లి సానుభూతిని పెంచుకునేందుకు ప్రయత్నించారు. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లు సీఎంగా ఉన్నారు. ఇప్పటికే తెలంగాణలో ఆయన అధికారంలో లేక ఇరవై ఏళ్లు అయినా చంద్రబాబు ముద్ర కనిపించేలా చేసుకోగలిగారు. ఇదే విషయాన్ని బలంగా యువ ఓటర్ల దృష్టిలోకి తీసుకెళ్లగలిగారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇవన్నీ కలిపి చంద్రబాబుకు సానుభూతి వచ్చిందని చెబుతున్నారు.
టీడీపీ ప్రజల్లోకి వెళ్తున్న సమయంలో అరెస్టు ఎపిసోడ్ వచ్చింది. నిజానికి చంద్రబాబు పర్యటనలు, పవన్ యాత్ర... లోకేష్ యువగళం అన్నీ జరిగినా పూర్తిగా అది రాజకీయ పోరాటం అయ్యేది. ప్రజలు బేరీజు వేసుకుని ఎవరికి ఓటు వేయాలో డిసైడ్ చేసుకుంటారు. కానీ ఇక్కడ రాజకీయాలకు అతీతంగా ఇంకేదో జరిగింది. అది ఓటింగ్ ప్రయారిటీలోకి వస్తోంది. అక్కడే వైసీపీ వ్యూహాత్మక తప్పిదం చేసిందన్న అభిప్రాయం వినిపించడానికి కారణం అవుతోంది.

# వ్యవసాయశాఖ మంత్రి కాకానికి కరువుపై అవగాహన లేదు.

**- మంత్రులు, అధికారులు చేతగాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎప్పుడైనా పొలాలను పరిశీలించాడా, రైతులతో కలిసి మాట్లాడాడా అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రశ్నించారు. ఆయనకు కరువుపై అవగాహన లేదని విమర్శించారు. నంద్యాలలో సిపిఐ కార్యదర్శి రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కరువుతో రైతులు అల్లడుతుంటే అధికారులు పట్టించుకోకుండా నిద్రపోతున్నారని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో నీళ్లు లేవని, రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల ఎకరాల్లో పంట వేయలేదన్నారు. 440 మండలాల్లో కరువు ఉంటే కేవలం 103 మండలాలనే కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందని ఆరోపించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలో ప్రజలు వలసలు పోతున్నారని, వలసలు నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వాన్ని చూసైనా మన రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలన్నారు. అక్కడి ప్రభుత్వం అక్టోబర్ నెలలోనే కరువు జిల్లాలు ప్రకటించి ఆ మేరకు కేంద్ర బంధాన్ని పర్యటింపజేసుకుందన్నారు. అసలు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చిందా, అది బహిర్గతం చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. రెవెన్యూశాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీ వీరంతా ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు. వీటిపై ఈనెల 20, 21 తేదీల్లో విజయవాడలో 30 గంటల పాటు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ఎన్నికల సమయంలో అప్పర్ భద్రర్ ప్రాజెక్టు చేపడతామని చెప్పి కేంద్రం 5300 కోట్లను మంజూరు చేసిందని, అప్పర్ భద్ర కడితే రాయలసీమకు చుక్క నీరు కూడా రాదన్నారు. నిన్న నూజివీడులో సీఎం జగన్ పట్టాలను పంపిణీ చేశారని, అప్పట్లోనే సిపిఐ పార్టీ ఆ



భూములను పోరాడి సాధించుకుందని, గతాన్ని జగన్ తెలుసుకోవాలని రామకృష్ణ హితవు పలికారు. అదీకాక తిరిగి సిపిఐ నాయకులనే హౌస్ అరెస్ట్ చేయడం ఎంతవరకు సబబని ఆయన నిలదీశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు పాల్గొన్నారు

# ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువస్తుంది.

**- సనాతన ధర్మం పేరిట మహిళలను వంటింటి కుందేలుగా మారుస్తోంది.**

**- మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు డాక్టర్ శాంతి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువస్తుందని, సనాతన ధర్మం పేరిట మహిళలను వంటింటి కుందేలుగా మారుస్తోందని మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు డాక్టర్ శాంతి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలు నంద్యాలలో జరుగుతున్నాయి మహాసభల్లో భాగంగా రెండవ రోజు కొండపల్లి కోటేశ్వరమ్మ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. ముందుగా సీనియర్ జాతీయ నాయకురాలు డాక్టర్ సంజీవమ్మ జెండావిష్కరణ చేయగా మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు నక్కీ బాలమ్మ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ శాంతి మాట్లాడుతూ ఇటీవల మణిపూర్లో మహిళలపై జరిగిన అఘాయిత్యాలకు జాతి సిగ్గుపడిందన్నారు. బాలికల పెళ్లి వయసును కేంద్ర ప్రభుత్వం 18 సంవత్సరాల నుండి 21 సంవత్సరాలు పెంచిందని, 18 సంవత్సరాల లోపు బాల్యవివాహాలనే అరికట్టలేకపోతున్నామన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ను పార్లమెంటులో చట్టం చేయడం మంచిదేనని, కానీ వాటిని 2024 ఎన్నికల్లో ప్రవేశపెట్టకపోవడం మోడీ ఎన్నికల వ్యూహమేనన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఎన్నికల్లో లబ్ది కోసమేనని ఆమె విమర్శించారు. మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జయలక్ష్మి, దుర్గ భవాని జాతీయ నాయకురాలు అక్కినేని వనజ, అరుణ, మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ విమల, సంధ్య కుమారి, యామిని,సిపిఐ రాష్ట్ర సహా కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, నంద్యాల




జిల్లా కార్యదర్శి రంగనాయుడు, మహిళా సమాఖ్య నాయకులు విమల, బషీరునిసా, సుగుణమ్మ, రాణి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, కర్నూల్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్
జిల్లా కార్యదర్శులు నాగరాముడు, ధనుంజయుడు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, నాయకులు సుబ్బరాయుడు, శ్రీను, చెన్నయ్యతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 52ను తొలగించాలి ఎస్టి కమిషనర్ కి వినతి ఇవ్వండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
ఈనెల 19వ తేదీ నా ఆంధ్రప్రదేశ్ ఎస్టి స్టేట్ కమిషనర్ డి.వి.జి శంకర్రావు గారు నంద్యాలకు విచ్చేయుచున్నారని గిరిజనుల మరియుఎరుకల,చెంచుల,లంబాడీల కష్టాలుతెలుసుకోవడానికివస్తున్న కమిషనర్ కి కిఓనెంబర్52( ఎస్టీ జాబితాలు ఇతర కులాలను చేర్చ ఇదే నీ రద్దు చేస్తున్నట్టు) రాష్ట్రసీఎం కానీమంత్రులు%ఉ%ఎమ్మెల్యేలుఎత్తివేస్తున్నట్టు సభలో ప్రకటన చేయాలని నంద్యాల జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్షుడుకాలింగిరాముడుఎరుకల సేవా సమితి సంఘం వారికి ఇతర గిరిజన గిరిజన బిడ్డలకు తెలియ చేశారు.
కుల వృత్తుల కష్టాలకు ఎన్ని ఏళ్ల నుంటే నా ఒడిదుడుకులు ఎదుర్కొంటూ జీవిస్తున్నాము గిరిజన,ఎరుకలలు ,లంబాడీలు, మరియు అడవి గిరిజనుల బిడ్డల ఏపీరాష్ట్రప్రభుత్వముఆదుకోవడంలో, ఈ నాలుగున్నర సంవత్సరంలో నిర్లక్ష్యం చేసింది.
మన కష్టాల గురించి అడగడం కాదు మన హక్కులు కాలు పోకుండా మన ఎస్టి రిజర్వేషన్లను కోల్పోకుండా మన కార్పొరేషన్ల డబ్బులు మనవారికి చెందే విధంగా మన ప్యాక్ లాక్ పోస్టులు మనకే చెందేతట్లుగా అలనాటి మేధావులు సూచించిన నిబంధనలను కాపాడుకోవాలని జిల్లా అధ్యక్షుడు కాలింగి రాముడు వారికి విజ్ఞప్తి చేశారు.
ఎస్టి రిజర్వేషన్ ఆరెండు పదికి పెంచాలని చైర్మన్ గారికి వినతి పత్రంఇవ్వండిఇప్పుడు గిరిజనుల సౌకర్యాలోని ఏమాత్రం ఏరాష్ట్రప్రభుత్వముమెరుగుపరచలేదు.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెనుక పడకురాల వారికి హరిజన గిరిజనులకు రిజర్వేషన్లు కేటాయించాలని రాజ్యాంగాన్ని వ్రాశారు. ఇప్పుడున్న ప్రస్తుత రాజకీయ నాయకులు ఓటు రాజకీయ కోసం కులాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారూ.. ఎస్ టి స్టేట్ కమిషనర్ డి వి జిశంకర్రావుగారికిజీవోనెంబర్52రద్దువిషయంగామెవెుఠరండాలుఅందించాలనినంద్యాలజిల్లాఅధ్యక్షుడు కాలింగిరి రాముడు ఎస్టికులంసంగం వారికి విజ్ఞప్తి చేశారు. మన ఎస్టి పిల్లల భవిష్యత్తు కాపాడుకోవాలంటే, మన ఎస్టి పిల్లలకు ఉద్యోగాలు, ఎస్టి పిల్లల హాస్టల్ కు రిజర్వేషన్లకు మొదలగు విషయాలలో ఎస్టీ కులం వారే పోటీ పడాల తప్ప ఇతర కులాల వారు చేర్చి మాకు పోటీగా పెంపరాదని ఎస్టీ కమిషనర్ గారికి తెలియ చెప్పగలరని కాలింగిరి రాముడు హెచ్చరించారు.

# రేపు నంద్యాల జిల్లాలో ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన.

**-పాణ్యం మండలం సుగాలిమిట్ట తండాలో గిరిజనులతో ముఖాముఖి.**

ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 18:
సుగాలి మెట్ట తండాను సందర్శించి గిరిజనుల సమస్యలపై ఆరా తీయనున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ఎస్టీ కమిషన్ పర్యటనను విజయవంతం చేద్దాం.... జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపురేపు పాణ్యం మండలం సుగాలి మెట్ట తండాకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు, ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పర్యటించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పేర్కొన్నారు.శనివారం సుగాలి మెట్ట తండాలో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ప్రాంగణాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి హుస్సేనయ్య తో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, సుగాలిమిట్ట సర్పంచ్ చంద్ర నాయక్, గిరిజన సంఘం నాయకుడు తిరుపాల్ నాయక్ లు కలిసి స్థల ప్రాంగణాన్ని పరిశీలించారు. రేపు జరగబోయే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి స్వీకారం చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా




నంద్యాల జిల్లాకు చైర్మన్ వస్తున్నట్లు తెలిపారు.నంద్యాల సిరివెళ్ల మండలం పర్యటన ముగించుకొని పాణ్యం లో గురుకుల రెసిడెన్షియల్ బాయ్స్ హాస్టల్లో సందర్శించి విద్యార్థులతో కలిసి సమావేశమవుతారు. విద్యార్థుల స్థితిగతులను అడిగి తెలుసుకుంటారు. అనంతరం పాణ్యం మండలం సుగాలిమిట్ట గ్రామాని సందర్శించి ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి అక్కడున్న గిరిజన సంఘ నాయకుల ద్వారా వినతి పత్రాలను స్వీకరిస్తారు.సమస్యలపై పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు.ఎస్టి కమిషన్ పర్యటనను ప్రతి ఒక్క గిరిజనులు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను వినతి పత్రాల ద్వారా షెడ్యూల్ ప్రోగ్రాం ప్రాంతాల్లో గిరిజనులు ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసుకోవాల్సిందిగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు తెలియజేశారు. భారీ ఎత్తున గిరిజనులు చేరుకొని పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఆర్పి మధు నాయక్, వాలంటరీ రవి నాయక్, వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ, ట్రైబల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో బంగారు,కాంస్య పథకాలు సాధించిన జస్వంత్ కు పలువురి అభినందలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:.
నంద్యాల జిల్లా నంద్యాల పట్టణం క్రాంతినగర్ కు చెందిన ఎం.గౌతమి,రాజీవ్ దంపతుల కుమారుడు మహంకాళి జశ్వంత్, ఇటీవల నవంబర్ 15 నుండి 18 వరకు కలకత్తాలో జరిగిన సెటిల్ బాట్మింటన్ రెండవ ఆల్ ఇండియా మినీ(అండర్-11) బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్-2023 పోటీలలో విజేతగా నిలిచారు.సింగిల్స్ విభాగం నందు బంగారు పతకం,డబుల్ విభాగం నందు కాంస్య పతకం సాధించడం జరిగింది.అతి పిన్న వయసులోనే జాతీయ స్థాయిలో పథకాలు సాధించడం రాష్ట్రానికి గర్వకారణం అని,జస్వంత్ ఇలాంటి పథకాలు సాధించడం ఎంతో ఆనందభరితంగా ఉందని,బ్యాడ్మింటన్ అంటే భారంగా భావించే తల్లి దండ్రులకు జస్వంత్ ఒక స్ఫూర్తిదాయకం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ కార్యదర్శి పి.అంకమ్మ చౌదరి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వంశీధర్ అభినందనలు తెలిపారు.అలాగే జస్వంత్ తల్లి దండ్రులు,ఈ పథకాలను సాధించడానికి ఎంతో కృషి చేసి,సాధన చేయించిన కోచ్ నాగార్జున రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




# గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూమా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు 'గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది' అనే కార్యక్రమంలో టిడిపి, జనసేన నంద్యాల టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యచరణలో భాగంగా నంద్యాల నుండి కానాల వెళ్లే రహదారులు గుంతల మయంగా మారడంతో మేము అభివృద్ధి చేసాము అంటూ ప్రగల్బాలు పలుకుతున్న వైసీపీ నాయకులు ఎక్కడ వేశారో చెప్పాలని టీడీపి జనసేన నాయకులు విమర్శించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖాలీల్ మహ్మద్, మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి, ముడియం కొండా రెడ్డి, కౌన్సిలర్ నాగార్జున, ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, జనసేన నాయకులు యదవల్లి విశ్వనాథ్,పిడికల సుధాకర్, సందీప్, పిచ్చికే రాజు, ఆకుల మల్లేష్ మరియు వార్డ్ ఇంఛార్జిలు,గ్రామ నాయకులు తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నాడు -నేడు పనులు ఇంకా ఎన్ని సంవత్సరాలకు పూర్తి చేస్తారో చెప్పండి.?

ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 18:
పాణ్యం మండలం, బలపనూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు నాడు - నేడు పనులకు 20.25 లక్షల డబ్బులు ఏర్పాటు చేశారు. ఇక్కడ విద్యార్థులకు, మరుగుదొడ్లు, బాత్రూములు, ఇంకా పూర్తికాలేదు .అని నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ ,త్రాగుటకు నీరు కూడాలేదు, ఉన్న వాటర్ ప్లాంట్, ఎప్పుడు మూస్తారు ఎప్పుడు తెరుస్తారో, తెలియని పరిస్థితి విద్యార్థుల్లో ఉన్నది. వంటగది సరిగ్గా లేక బయటనే వంట మనుషులుబయట చేయుచున్నారు. అయితే నాడు నేడు పనులలో సరైనటువంటి నాణ్యతలేని ఇసుక, సిమెంటు, కంకర, కడ్డీలు, వేసి తూతూ మంత్రంగా ఈ పనిలు చేసి డబ్బులు అయిపోయి నా చేతి నుంచి యాభై మూడు వేల రూపాయలు నాచేతి నుండి పెట్టుకున్నాను అని చెప్పడం చాలా దారుణం, నాణ్యతలేని పనులు చేపించి, ప్రతి తరగతి గదులలో ఫ్యాన్లు లైట్లు విద్యార్థులను బెదిరిస్తూ, మీరు లైట్లు వేసుకోకూడదు ఫ్యాన్లు వేసుకోకూడదు అని దగ్గరుండి మరీ ఆఫ్ చేసి వెళతారు. కరెంట్ బిల్లు ఎవడు కడతాడు, అని అసభ్యకర పదజాలంతో విద్యార్థులను హెచ్ఎం గారు తిట్టడం జరుగుతున్నది, తరగతి గదులకు పెయింట్ లేక, పైనుండి పెచ్చులు ఊడి పడుతున్నది, స్కూల్ ఆవరణంలో, గడ్డి, పిచ్చి మొక్కలు, చెత్త, పేరుకు పోయి , గ్రౌండ్లో విద్యార్థుల ఆడుకునే పరిస్థితి లేదు. హెచ్ఎం నారాయణకి ఫోన్ చేసి వివరణ అడుగగా మీరు ఏం రాసుకుంటారో రాసుకోపోండి , చెప్పుకుంటారో చెప్పుకోపోండి, అన్నారు. ప్రతి రోజు వంట వారు విద్యార్థులు ఏమి అన్నం పెడుతున్నారో తెలియనిపరిస్థి, ప్రతి రోజు మెనూ పాటించడం లేదు, కాబట్టి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పైన, మంత్రంగా విచారణ చేస్తున్నటువంటి అధికారుల పైన, ఇక్కడ ఉన్నటువంటి హెచ్ఎం పైన వెంటనే చర్యలు తీసుకోవాలని మేముకోరుతున్నాం. ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ని పెద్ద ఎత్తున ముట్టడిస్తామని భారత విద్యార్థి ఫెడరేషన్ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజా సతీష్, జానూ, రాజు తదితరులు పాల్గొన్నారు.




# గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలు

గుడివాడ
వార్షిక తనిఖీలలో భాగంగా గుడివాడ సబ్ డివిజన్లోని గుడ్లవల్లేరు, గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్. ఈరోజు మధ్యాహ్నం డి.ఐ.జి అశోక్ కుమార్ గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ లో తనిఖీ నిర్వహించిన అనంతరం గుడివాడ లోని తాలూకా పోలీస్ స్టేషన్ లో తనిఖీ నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గుడివాడలో పెద్దగా నేర చరిత్ర కనిపించలేదని, మోటూరు లాంటి కొన్ని సమస్యాత్మక గ్రామాలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గుడివాడ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన జగనన్న కాలనీలో ప్రజలు నివాసం ఉంటున్నారని, అక్కడ ఎటువంటి అసాంఘిక చర్యలు, గొడవలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గుడివాడ తోపాటు పరిసర ప్రాంతాలలో గంజాయి, గుట్కా అమ్మకాలు పెద్దగా లేవని, ఈ ఏడాది రెండు కేసులు మాత్రమే నమోదు అయ్యాయని, ఏలూరు రేంజ్ పరిధిలో గంజాయి అమ్మకం దారులపై ఎన్నో కేసులు నమోదు చేశామని డిఐజి అశోక్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్పీ పి జాషువా, గుడివాడ డి.ఎస్.పి శ్రీకాంత్, తాలూకా స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ప్రాధాన్యత భవన నిర్మాణాలను వారపు లక్ష్యాలు నిర్ధేశించుకొని పూర్తి చేయండి.

### -పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 18: పెండింగ్ లో ఉన్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రాధాన్యత భవనాల ప్రగతి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న ప్రాధాన్యత భవన నిర్మాణాల్లో పెండింగులో ఉన్న 96 గ్రామ సచివాలయాలు, 91 రైతు భరోసా కేంద్రాలు,72 వైయస్సార్ హెల్త్ క్లినిక్ ల పనులు వారపు లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతివారం వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షిస్తున్నారని.... ఈ నేపథ్యంలో ప్రతివారం 11 గ్రామ సచివాలయాలు, 13 రైతు భరోసా కేంద్రాలు, 10 వైయస్సార్ హెల్త్ క్లినిక్ ల పూర్తిచేసేలా వారపు లక్ష్యాలు నిర్ధేశించుకొని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఇప్పటివరకు 274 గ్రామ సచివాలయాలు, 199 రైతు భరోసా కేంద్రాలు, 97 వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను సంబంధిత శాఖలకు స్వాధీనం చేశామని పంచాయతీరాజ్ శాఖ ఎస్.ఈ రామ్మోహన్ కలెక్టర్ కు నివేదించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ, డిఈలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఈవో పెద్దిరాజుని సన్మానం చేసిన రిటైర్డ్ ఎంప్లాయిస్.



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 18: శ్రీశైల దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు రాచయ్య స్వామి వారు మల్లికార్జున స్వామి హెచ్ సిద్దయ్య స్వామి మల్లికార్జున బాబు స్వామి వారు ఈవో పెద్దిరాజు వారికి వేద ఆశీర్వచం చేసి శాలువాతో సన్మానించడం అయినది. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పీవీ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్ మల్లికార్జున శాలువాతో సన్మానించడం అయినది తరువాత ఈవో పెద్దిరాజు చేతులతో యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబరును ఓపెన్ చేయించడం జరిగింది. మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షన్ వేతనమును నెలకు వంద రూపాయలు మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ లో ఎవరైనా శివైక్యం చెందిన వారికి ఒక్కరోజు వేతనము రికవరీ చేయుట పరిమిషన్ ఇవ్వవలసినదిగా కోరడమైనది ఈ విషయంపై ఈవో సానుకూలంగా స్పందించి అంగీకారం తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంగం గౌరవ సలహాదారులు టి నాగమల్లయ్య కె వి ఎస్ రామిరెడ్డి సి శరభారెడ్డి ఎం రాచయ్య స్వామి ఎం మల్లికార్జున స్వామి ఎం బ్రహ్మయ్య, అధ్యక్షులు పీవీ శంకరయ్య ఉపాధ్యక్షుడు జి వెంకటరాముడు ప్రధాన కార్యదర్శి ఎన్ మల్లికార్జున అదనపు కార్యదర్శి పి చంద్రశేఖర్ కోశాధికారి స్వామి రెడ్డి సభ్యులు పి దర్గయ్య యూనియన్ కన్వీనర్ ఎం బీమ్లా నాయక్ యూనియన్ సభ్యులు సత్యరాజు కే వెంకటేశ్వర్లు బోసిరెడ్డి జి కాశయ్య రంగయ్య కే మల్లయ్య నేమిలయ్య టి రంగయ్య సీనియర్ కాశయ్య మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొనడం జరిగినది.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోతే వైసిపి ప్రభుత్వం పతనమే.




ఆంధ్రప్రదేశ్ నంద్యాల నవంబర్ 18: అంగన్వాడి వర్కర్స్ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నంద్యాల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కే ఎం డి గౌసు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. నిర్మలమ్మ లతో నాయకురాలు సునీత, నాగరాణి, వసంత, వెంకటరమణమ్మ లతో పాటు 200 మంది పైగా అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.అంగన్వాడిల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి మద్దతు తెలిపిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి గారు, జిల్లా అధ్యక్షురాలు నిర్మలమ్మ అనంతరం ఈ రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ప్రారంభించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి గారు సందర్శించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చే ముందు నేను ఉన్నాను- నేను విన్నాను మీ కుటుంబంలోని పెద్దకొడుకులా, ఒక అన్నగా ఉంటానని, మీ జీవితంలో వెలుగులు నింపుతానని చెప్పిన మాటలు మరిచి నాలుగున్నర సంవత్సరాల పూర్తయిన నేటి వరకు అమలు చేయకపోవడం దుర్మార్గమని ఈ రిలే నిరాహార దీక్ష అనంతరం వైసిపి ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రజలకు సేవ చేస్తున్నానని చెప్తున్నాడు రాష్ట్ర ప్రజలంతా ముఖ్యంగా మహిళలంతా కలిసి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా బటన్ నొక్కి ఇంటికి సాగనంపి వైసిపి ప్రభుత్వాన్ని పతనం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణా కన్నా అధనంగా వేతనాలు పెంచాలి.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలి.

వేతనంలో సగం ఫెన్సన్ ఇవాలి. ఫ్రీస్కూల్ బలోపేతం చేయాలి.

అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సం.. రాలకు పెంచాలి.

ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి.

అంగన్వాడీ పిల్లలకు అమ్మఒడి, యూనిఫారమ్ ఇవ్వాలి.

వైయస్ ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలి. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి.

2017 నుండి పెండింగ్లో ఉన్న టి.ఎ బిల్లులు ఇవ్వాలి.

లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలి. ఆయిల్, కందిపప్పు క్వాంటటీ పెంచాలి.

సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలి.

సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలిగించాలి. సర్వీస్లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలి, భీమా అమలు చేయాలి.

# నంద్యాలలో ఘనంగా రాయలసీమ నామకరణ దినోత్సవం.

### -రాయలసీమ అభివృద్ధిని విస్మరించి ద్రోహులుగా మారకండి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18: సంస్కృతి, సామాజిక చైతన్యంతో విరాజిల్లిన రాయలసీమ నేడు కొందరి స్వార్థం వలన సంస్కృతి, సాంప్రదాయాలకు విఘాతం కలయగుతోందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్ష ఏరువ రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

శనివారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో 95 వ రాయలసీమ నామకరణ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిజాం నవాబు తన అవసరాల కోసం బ్రిటిష్ పాలకులకు వదలేసిన ప్రాంతాన్ని సీడెడ్ గా (వదలివేయబడిన లేదా అనాథ ప్రాంతంగా) పిలువబడేదన్నారు. ఈ పేరు అగౌరవంగా ఉందని ఈ ప్రాంతాన్ని దత్తమండలాలు అని వ్యవహరించేవారని పేర్కొన్నారు. చారిత్రిక, సాంస్కృతికంగా విరాజిల్లిన ప్రాంతం అనాథగా, దత్తమండలాలుగా ఉండటం సరికాదని నవంబరు 18, 1928 న నంద్యాల పట్టణంలో దత్తమండల సభ నిర్వహించి చిలుకూరి నారాయణరావు ప్రతిపాదన మేరకు ఆనాటి ప్రముఖులు శరభా రెడ్డి, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, కడప కోటి రెడ్డి, ఖాదరబాదర నర్సింగ రావు, ఆత్మకూరు సుబ్రహ్మణ్యం శ్రేష్టి, రాజ సుబ్బరాయుడు శ్రేష్టి, కె కేశన్న , ఓరుగంటి సుబ్రహ్మణ్యం, టి. రామబధ్రయ్య, దాదాఖాన్ సిరాని బహుదూర్ తదతరులు రాయలసీమ నామకరణం నిర్ణయాన్ని సమర్థించారని వివరించారు. రాయలసీమగా ఆరోజు నుండి ఆత్మగౌరవ దీప్తిగా విరాజిల్లుతోందన్నారు. అస్తిత్వం కోసం ఉద్యమించి రాయలసీమ నామకరణంగా ఏర్పరుచుకుని ఆనాడే కోస్తాంధ్ర ప్రాంత నాయకుల వివక్షతను పప్పూరి రామాచార్యులు, కడప కోటిరెడ్డి, కల్లూరి సుబ్బారావు, హలహర్వి సీతారామిరెడ్డి తదితర ప్రముఖులు వ్యతిరేకించారని గుర్తు చేసారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడంతో ఆనాటి కోస్తాంధ్ర ప్రాంత పెద్దలకు , రాయలసీమ ప్రాంత పెద్దల మధ్య రాయలసీమ హక్కుల పత్రం శ్రీబాగ్ ఒడంబడిక నవంబరు16, 1937 న ఏర్పడిందన్నారు. ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఏ.జి.యమ్. శివనాగిరెడ్డి మాట్లాడుతూ..దశాబ్దాలుగా పాలకులు, ప్రతిపక్షాలు తమ రాజకీయ స్వార్థం కోసం రాయలసీమ అభివృద్ధిని విస్మరిస్తున్నాయని, వీరి మోసపూరిత వాగ్దానాలు, ప్రకటన పట్ల రాయలసీమ సమాజం అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాయలసీమలోని మేధావులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, యువత, మహిళలు, న్యాయవాదులు, విద్యావేత్తలు తమ బాద్యతగా రాయలసీమ భవిష్యత్తు కాపాడుకునేందుకు ముందుకు రావాలని, పాలకులను ప్రశ్నించడం రాయలసీమ ప్రజలకు నేర్పాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా రాయలసీమ నామకరణాన్ని పురస్కరించుకుని మిఠాయిలు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ పర్వేజ్, సుధాకర్ రావు, పట్నం రాముడు, తిరుపాలు యాదవ్ పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ ల పరిధిలో పేకాటపై 146 కేసులు నమోదు.

### -పేకాట ఆడుచున్న 641 మంది అరెస్ట్. -వారి వద్ద నుండి 38,14,997/-రూపాయలను సీజ్.-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18: ప్యాపిలి మండలంలో మూడు పోలీస్ స్టేషన్లు అయినటువంటి ప్యాపిలి పోలీస్ స్టేషన్ జలదుర్గం పోలీస్ స్టేషన్ రాచర్ల పోలీస్ స్టేషన్లలోని ఉన్నటువంటి కొండలు గుట్టలలోని పేకాట స్థావరాల సమాచారము కొరకు ప్రతిరోజు డేబీట్లు పంపుతున్నాము.

అందులో భాగంగా రాబడిన సమాచారం మేరకు ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతు దొడ్డి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 15 మందిని పట్టుకొని వారి వద్ద నుండి ఒక లక్ష 6 వేల రూపాయల నగదును సీజ్ చేసి ముద్దాయిలందరినీ అరెస్టు చేసి గౌరవ డోన్ మెజిస్ట్రేట్ ముందర హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు పై అందరి కి శిక్ష విధించమైనది. అదేవిధంగా ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడిపాడు గ్రామ శివారులలో పేకాట ఆడుతున్న 8 మంది ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి వేల రూపాయలని సీజ్ చేసి కేసు నమోదు చేసినాము. ప్యాపిలి సర్కిల్ లోని మూడు స్టేషన్లో పరిధిలో ప్రతిరోజు పేకాట జరుగు ప్రదేశంలో డేబీట్లో పంపుతూ గ్రామంలో సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకొని సమాచారాన్ని సేకరించుచున్నాము. అంతేకాకుండా గ్రామంలో జరుగు ప్రతి సమాచారం గురించి కొంతమంది ప్రత్యేకమైన వ్యక్తుల ద్వారా సేకరించమని. గ్రామ సందర్శన నిమిత్తం గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించినప్పుడు అసాంఘిక కార్యకలాపాలైన పేకాట నాటు సారా బెల్టు షాపులు మట్కా లాంటి పైన సమాచారం అందించవలసిందిగా వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచుతామని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని చట్టపరకారం గట్టి చర్య తీసుకుంటామనిసైబర్ క్రైమ్ పై కూడా అవగాహన కల్పిస్తున్నాం.

పేకాటపై నమోదు చేసిన కేసుల వివరాలు

1) .CR.no.96/23, u/sec 9(1)APG act of Peapully PS,
arrest:A1 to A15,
seizure Rs. 1,00,600/-.

2) .CR.No.103/23, u/sec 9(1)APG act of Peapully PS.
Arrest: A1 to A8,
seizure Rs. 10,500/-.




%అంతేకాక నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ ల పరీదులలో ఈ పేకాటపై సుమారుగా 146 కేసులు నమోదు చేసి పేకాట ఆడుచున్న 641 మంది అరెస్ట్ చేయడం జరిగింది.వారి వద్ద నుండి 38,14,997/- రూపాయలను సీజ్ చెయ్యడమైనది.

కావున ఈనాడు దినపత్రికలో ప్రచురించిన వార్తలో ఎలాంటి వాస్తవం లేదు.దీనిని పోలీస్ శాఖ తరపున పూర్తిగా ఖండిస్తున్నాం.

# నాపరాయి మైనింగ్ పరిశ్రమల పరిస్థితులపై సమీక్షించిన గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.

### -బనగానపల్లెలోని ఎంపీపీ కార్యాలయంలో మంత్రుల అధ్యక్షతన సమీక్ష.

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 18: నాపరాయి మైనింగ్ పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై లీజుదారులు, పరిశ్రమల యజమానులతో ప్రధానంగా చర్చజీవో-65 ప్రకారం 'డెడ్ రెంట్' కట్టడంలో గల ఇబ్బందులను మంత్రులకు వివరించిన నాపరాయి పరిశ్రమ యజమానులుడెడ్ రెంట్ సంవత్సరంలో ఎప్పుడైనా కట్టే పాత పద్ధతిని మార్చి కొత్తగా ఏడాదిలో నాలుగు సార్లు కట్టడం వల్ల, రాయల్టీ నిధులు వెనక్కి పోతుండడాన్ని మంత్రులకు వివరించిన మైనింగ్ యజమానులునాపరాయి పరిశ్రమలకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వినతి.సీఎఫ్ఓ,సీఎఫ్ఈ, ప్రతి ఏడాది కొనసాగించడం లీజుదారులకు ఇబ్బందికరం, రెన్యువల్ లా కాకుండా ఒకేసారి కట్టేలా ప్రభుత్వం సహకరించాలి.

నాపరాయి పరిశ్రమలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5శాతం తగ్గించడంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చొరవకు ప్రశంసలు

పరిశ్రమలకు సంబంధించిన కాలుష్యంపై ఈసీ విధించే విషయంలోనూ ప్రభుత్వం సహకరించాలి.

నాపరాయి పరిశ్రమలే బనగానపల్లె సహా చుట్టుపక్కల వేలాది మందికి జీవనాధారమైన నేపథ్యంలో పాత విధానాలను కొనసాగించాలని కోరిన లీజుదారులు, నాపరాయి పరిశ్రమల యజమానులు

పరిశ్రమలకు అనుమతుల విషయంలో సరళమైన పాత విధానాలు అమలు చేయాలి.

మార్బుల్, గ్రానైట్, కృత్రిమ రాళ్లు వచ్చిన నేపథ్యంలో నాపరాయి ప్రాధాన్యత తగ్గుతోందని వాపోయిన పరిశ్రమల యజమానులు




హాజరైన జెడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, నాపరాయి పరిశ్రమలు, లారీ యజమానులు, లీజుదారులు తదితరులు.

# 2024 లో వైఎస్ జగన్ ఎందుకు కావాలంటే పల్లెకు పోదాం కార్యక్రమం రుజువు చేసిన పేదలు: గన్నవరం జెడ్పీటీసీ.

గన్నవరం

2024 లో వైఎస్ జగన్ ఎందుకు కావాలంటే పల్లెకు పోదాం కార్యక్రమం లో ఒక్క గన్నవరం గ్రామంలోనే ఆధారాలతో రుజువు చేసిందని గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజా బెత్ రాణి అన్నారు. గెలుపు నూటికి నూరశాతం ఆధారాలు చెపుతున్నాయి గన్నవరం గ్రామంలో అధికారులు నాలుగు సచివాలయంలో ఇచ్చిన నివేదికలు ప్రకారం నవరత్నాలలో భాగంగా 25 సంక్షేమ పథకాలు ద్వారా %ంషి ర్, ఎషి%, మైనార్టీ, %శీషి% లోని పేద ప్రజలకు డైరెక్టుగా రాజికియలతో సంబంధం లేకుండా వారి అకౌంట్ లో 66కోట్లు 06 లక్షల 53 వేలు 804 రూపాయలు వేయటం జరిగిందని అన్నారు. దీనితో పేద ప్రజలు కొనుగోలు శక్తి పెరిగింది. పేదలు జీవన ప్రమాణాలు పెరుగుటకు నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ ఆలోచన ప్రకారం నేరుగా డబ్బులు వారి అకౌంట్ లో వేయటం జరిగిందని అన్నారు. ఇంతకు ముందు దేశంలోనే ఏ రాష్ట్రం కూడా ఇటువంటి పథకాలు అమలు చేయలేదని ఆమె అన్నారు. అంతే కాకుండా ఇండైరెక్ట్ సహాయం ఇంటి స్థలం నిర్మాణం, విద్యకనుక, టాబ్, జగనన్న తోడు, గోరుముద్ద లాంటివి నాడునేడు, గ్రామసచివాలయం, రోడ్లు, అభివృద్ధికి. 45 కోట్లు 71లక్షలు 96 వేలు 935 రూపాయిలు అభివృద్ధి ఒక్క గన్నవరం గ్రామంలోనే జరిగింది అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంపన్నుల కోసం పనిచేయగా, సీఎం జగన్ మోహన్ రెడ్డి పేదల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని ఆమె అన్నారు. 25 సంక్షేమ పథకాలు ద్వారా పేదలను సోమరిపోతులను చేస్తున్నారని విమర్శించిన చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే ఇంతకంటే ఎక్కువ పథకాలు అమలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 14 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన చంద్రబాబు తాను అధికారంలోకి రాగానే సంపద సృష్టిస్తానని చెప్పడం ఆయన మాయమాటలకు నిదర్శనమన్నారు జగన్ గెలుపు పేదల గెలుపని మరోసారి జగన్ మోహన్ రెడ్డి కి అధికారం ఇస్తే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారనీ ఆమే అన్నారు. గన్నవరం నియజకవర్గం లో ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు పూర్తిగా అమలు చేస్తూనే తన స్వంత నిధులతో విద్య, వైద్యం, అపదలో ఉన్నవారికి లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయం చేసి నియోజకవర్గంలో ప్రజలు మన్ననలు పొందారు. ఈ సారి ఎన్నికలలో వంశీ 50 వేలు ఓట్లు మెజారిటీతో గెలుస్తారు అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 175 సీట్లు సాధిస్తారని ఆమె అన్నారు.

# మున్సిపల్ చైర్మన్ వర్సెస్ కమీషనర్..!

- -లక్షలు ఖర్చు పెట్టిన నేతలకంటే ఆ అధికారి అంటే ఎమ్మెల్యే కు ఎందుకంత ప్రేమో?
- -వారం రోజులుగా కార్యక్రమాలకు దూరంగా చైర్మెన్.
- -నమ్ముకున్న నేతలు ముఖ్యమా?ఆ అధికారి ముఖ్యమా?
- -ఆ అధికారి ప్రవర్తనతో ఇబ్బందిపడుతున్న నేతలు,అధికారులు,సిబ్బంది..-మున్సిపల్ మినిస్టర్ కు పిర్యాదు చేయనున్న మైనార్టీ సంఘాలు.
- -సోషల్ మీడియా అంటే ఆయనకు చులకన.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
ప్రభుత్వాలు ఏవి వచ్చినా మైనార్టీల కు ప్రాధాన్యత ఇస్తున్నాయి.మైనార్టీలకు పదవులు ఇస్తున్నారు.వైసిపి ప్రభుత్వంలో నంద్యాల మైనార్టీలకు పెద్ద పీట వేసింది.పట్టణ ప్రదమ పౌరురాలుతో పాటు ఎందరో కౌన్సిలర్స్ అయ్యారు.శిల్పా కుటుంభం పై అభిమానంతో లక్షలు ఖర్చుచేసి గెలుపొందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్లు గా మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చారు.ఈ క్రమంలోనే మాభున్నిసా కు చైర్మెన్ పదవి లభించింది.మున్సిపాలిటీలో ఏడాదిన్నర క్రితం వున్న ఓ అధికారి ఉన్నత వరకు ప్రశాంతంగా వుండేది.బదిలీల్లో భాగంగా ఆ అధికారి మరో ప్రాంతానికి బదిలీ అయ్యారు.కొత్తగా వచ్చిన ఓ అధికారి వచ్చినప్పటి నుంచి అందరిపై చిర్రుబుర్రు లాడటం ఆయన వంతు అయింది.పట్టణ ప్రదమ పౌరురాలితో పాటు అధికారులు,సిబ్బంది,ప్రజలు, కౌన్సిలర్స్ అందరిపై చిందులు వేశారు.పాత్రికేయులు అంటే ఆయనకు చిన్న చూపు,జరుగుతున్న అవినీతిని బయట పెడుతున్నారని మీడియా తో మాట్లాడరు, ఏ విషయం నేటి వరకు ఒక్క ప్రెస్ మీట్ పెట్టిన దాఖలాలు లేవు.సోషల్ మీడియా లో వచ్చే కథనాలు ఆయనకు కోపం తెప్పిస్తాయి.గతంలో చైర్మెన్ పై వాదులాట జరగడంతో మైనార్టీ సంఘాలతో చర్చలు జరిపి సమస్యను అప్పట్లో సద్దుమణిగింది. గతంలో ఓ మైనార్టీ మంచినీటి సమస్యకు ఫోన్ చేస్తే వెటకారంగా మాట్లాడిన విషయం ఆధారాలతో సహా సోషల్ మీడియా లో వచ్చిందే.తాజాగా గత గురువారం నుంచి ఇద్దరి మధ్య ఏమి జరిగిందో ఆ దేవుడికే తెలియాలి.నాటి నుంచి నేటి వరకు చైర్మెన్ ఎలాంటి కార్యక్రమాలకు హాజరు కావడం లేదు.పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.పట్టణంలో ఎమ్మెల్యే శిల్పా రవి ఉదయం నుంచి రాత్రి వరకు సుడిగాలిలా తిరుగుతున్న చైర్మెన్ హాజరు కావడం లేదు.కొద్ది రోజులు సెల్ ఫోన్ చేసినా రెస్పాన్స్ లేదు.కొందరికి మాత్రం ఆరోగ్యం బాగాలేదని చెప్పుకొస్తున్నారు.మరో వైపు మాత్రం ఏడాదిగా ఇద్దరి మధ్య సమన్వయ లోపం వున్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని తెలుస్తుంది.లక్షలు ఖర్చు పెట్టి నమ్ముకున్న నాయకుడు అండగా వుంటారని ఆశించారు.ప్రాణాలు సైతం పణంగా పెట్టే నాయకులకంటే ఆ అధికారి అంటే ఎమ్మెల్యే శిల్పా రవి కి ఎందుకు అంత ప్రేమ అర్థం కానీ పరిస్థితి.ఆదుకుంటారనుకున్న నాయకుడు పట్టించుకోకపోవడంతో సహచర నాయకులు అయోమయంలో పడ్డారు.ప్రధమ పౌరురాలి పరిస్తితి ఇలా వుంటే సాధారణ కౌన్సిలర్ పరిస్థితి అర్థం చేసుకోవాలి.మున్సిపాలిటీలో ఆ అధికారి ఉన్నత వరకు మున్సిపాలిటీ లో చైర్మెన్ అడుగుపెడుతుందో లేదో.మరో వైపు ప్రధాన పత్రికల్లో కథనాలు రావడంతో మైనార్టీ సంఘాలు గుర్రుగా వున్నట్లు తెలుస్తోంది.కొందరు మైనార్టీ నాయకులు మున్సిపల్ మినిస్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది.అసలే నంద్యాల అసెంబ్లీ స్థానం మైనార్టీ లకు కేటాయిస్తున్నారని ప్రచారం వస్తున్న సమయంలో ఇలాంటి సంఘట జరగడం నాయకులకే ఇబ్బంది.ప్రతిపక్షాలు ఈ సంఘటనపై భారీ స్థాయిలో పట్టణంలో ధర్నాలు నిర్వహించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.ఒక్క అధికారి కావాలో, వేల సంఖ్యలో వున్న మైనార్టీలు కావాలో అధికార పార్టీ నాయకులు నిర్ణయం తీసుకోవాలి.సమస్య తీవ్రరూపం దాల్చక ముందే ఎమ్మెల్యే చొరవ తీసుకుంటారో లేదో.ఆయన వచ్చినప్పటి నుంచి మున్సిపాలిటీ లో జమా ,ఖర్చులు అన్ని గోప్యం.ఏడాది నుంచి ఆ అధికారి గుట్టుచప్పుడు కాకుండా భారీగా కుడబెట్టుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొందరు ఆయన అక్రమ ఆస్తులపై ఎసిబి కి పిర్యాదు చేయనున్నట్టు సమాచారం.



## ఇప్పటంలో రేషన్ షాపును తనిఖీ చేసిన డియస్ఓ

### -6ఎ కింద కేసు నమోదు

తాడేపల్లి
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఇప్పటంలో శనివారం సివిల్ సప్లయ్ డియస్ఓకోమలి పద్మ కి రాబడిన ఫిర్యాదు మేరకు రేషన్ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డియస్ ఓ కోమలి పద్మ మాట్లాడుతూ గత కొంత కాలంగా ఇప్పటంలో 21వ రేషన్ షాపు నిర్వహిస్తున్న శివరమణ కుమారి లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేయకుండా వేలిముద్రలు వేయించుకుని, డబ్బులు ఇస్తామంటూ చెబుతోందని జరిగిన ఈ సంఘటనపై కొందరు ఫిర్యాదు చేయడంతో 21వ నెంబరు షాపును తనిఖీ చేశామని, ఈ షాపులో లబ్దిదారులకు ఇవ్వకుండా మిగిల్చిన బియ్యం 900 కేజీలు గుర్తించామని, పంచదార అరకిలో ప్యాకెట్లు 150 గుర్తించి నిత్యావసర సరుకుల చట్ట ప్రకారం 6ఎ కింద కేసు నమోదు చేశామని ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో మంగళగిరి సియస్టిడి దుర్గారావు, విఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తనిఖీ ప్రాంతంలో వేలిముద్రలు వేసుకుని బియ్యం ఇవ్వని వారిని కలిసి వివరాలు సేకరించారు.

## 6వ జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు నవంబర్ 18:
ఆరవ పకృతి వైద్యం దినోత్సవ కార్యక్రమం నందికొట్కూరు పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు వీరం మురళీధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ న్యాచురోపతి ఆర్గనైజేషన్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యాచురోపతి మరియు గవర్నమెంట్ ఆఫ్ ఆయుష్ వారి సహకారాలతో కౌన్ బనేగా స్వస్థ రక్షక్ పోటీలు ఏ విధంగా పాల్గొనాలి అని డాక్టర్ వీరం మురళీధర్ రెడ్డి వివరించారు ఈ పోటీలో పాల్గొనవలసిన వారు వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఈ వెబ్సైట్ లింకును ఐ ఎన్ ఓ సూర్య ఫౌండేషన్ అందిస్తుంది దీనికి సంబంధించిన మెటీరియల్ వెబ్సైట్ ఇచ్చిన లింకులో అన్ని సమకూరుతాయి అదేవిధంగా శాంపిల్ క్వశ్చన్ పేపర్స్ అందులో పొందుపరచబడినది దీనిలో వయసు 12 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పురుషులు మరియు స్త్రీలు పాల్గొనవచ్చు విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించబడును విద్యార్థి విద్యార్థులు 6 నుంచి 12 తరగతుల వరకు చదివేవారు మాత్రమే బహుమతులు అందించబడును ఎగ్జామ్ 50 నిమిషాల పాటు ఉంటుంది ఆన్లైన్లో ఉంటుంది 50 క్యూస్షన్స్ ఉంటాయి ఈ ఎగ్జామ్ ను డిసెంబర్ 31 వ తారీకు లోపల ఆన్లైన్లో రాయవలసి ఉంటుంది కావున స్టూడెంట్స్ అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందని ఈ ఎగ్జామ్ ఇంగ్లీష్ మాంధ్యంలో లేదా హిందీ మాంధ్యంలో మాత్రమే రాయడానికి వీలవుతుందని ఇందులో ఇందులో రాసిన పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది ఈ ప్రోగ్రాం లో గెలిచినటువంటి విన్నర్స్ కు 26వ తారీకు జనవరి రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా ప్రముఖ వ్యక్తుల సమక్షంలో ప్రైసెస్ ఇవ్వబడును కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు మరియు పెద్దలకు వారి వారి యొక్క ఆరోగ్యం కాపాడుకోవచ్చునని అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క ఆరోగ్యం పైన వారికి పూర్తి అవగాహన వస్తుందని వ్యాధుల భారీ పడకుండా కాపాడుకోవచ్చునని డాక్టర్ వీరం మురళీధర్ రెడ్డి గారు నాచురోపతి ఫిజీషియన్ పకృతి వైద్య నిపుణులు వివరంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు

ఈ కాంపిటీషన్లో శాంపిల్ క్యూస్షన్స్ ఏ విధంగా ఉంటాయని ఉదాహరణకు 1.అన్ని రకముల వ్యాధులకు కారణం ఏమి? ఆన్సర్ విష పదార్థములు 2.పకృతి వైద్యం అనగా ఆన్సర్ విష పదార్థములను తొలగించడం 3.కోషన్ ప్రాణ శక్తి అనగా ఆన్సర్ వ్యాధులను ఎదుర్కొనే శక్తి కోసం 4. జలుబు దగ్గు జ్వరం బేదులు మన శత్రువుల ఆన్సర్ ఇది మన స్నేహ శత్రువులు 5.కడుపునొప్పి వచ్చిన ఏం చేయాలి




ఆన్సర్ తడి బట్ట లేదా మట్టి పట్టి ని కడుపుపై వేసుకోవాలి
6.కోషన్ మంచి ఆరోగ్యానికి ఎన్ని గంటల నిద్ర అవసరం ఆన్సర్ ఎనిమిది గంటలు క్యూస్షన్ 7. జలనీతి వలన ఉపయోగం ఏమి ఆన్సర్ కళ్ళు ముక్కు చెవులు ఆరోగ్యంగా ఉంటాయి
8. నవ్వడం వల్ల లాభమేమి ఆన్సర్ మన ముఖం అందంగా ఉంటుంది ఆరోగ్యానికి చాలా మంచిది
9.కోషన్ పంటి యొక్క చిగుళ్ళను పసుపు మెంతి నూనె ఉపయోగం ఆన్సర్ పనులు చిగుళ్ళు బలంగా ఉంటాయి.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్ సునీత గారు కే కాజా హుస్సేన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పరిమళ మరియు డాక్టర్ అమరావతి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గుండిమెడలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

తాడేపల్లి
మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు శనివారం గుండిమెడలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో %ఎ%83వ బూత్ కమిటీ అధ్యక్షులు, గుండిమెడ రమేష్ బాబు, గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నామతోటి రాంబాబు, సీనియర్ నాయకులు అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది.:

### –టీడీపి నాయకులు వెనిగండ్ల రాము

గుడివాడ
బంటుమిల్లి రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయాన్ని తెలుగు దేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము సందర్శించారు.అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ, అర్చకులు వెనిగండ్ల రాముకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అయ్యప్ప స్వామి వారికి వెనిగండ్ల రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలా ధారులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని వెనిగండ్ల రాము ప్రారంభించారు.అన్నదాన కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసిన ఆలయకమిటీకి వెనిగండ్ల రాము ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన నిర్వాహణ కమిటీ ప్రసిడెంట్ కొత్త వీరయ్య, తాళ్ళూరి వెంకట సుబ్బారావు, తుంపుడి సాంబశివరావు, కొల్లిపర సాయి, కె. ఫణి, ఆర్యవైశ్య సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎక్కలి మణిదీప్, సెక్రటరి చెక్కా రాంసుధీర్, సిహెచ్ మల్లిక్, కొత్తా కిరణ్, దేసు సురేష్ కుమార్, సుగ్రీవ విజయభాస్కర్, బెజవాడ బాజీశ్వర రావు. జే. రాంబాబు, తిరివీదిలి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

